

# చెంచుల సంస్కృతి



# మిరాసి కట్టుబాట్లు, కుటుంబాలు, అవేశకావేశాలు

చింతల చుట్టుప్రక్కల ప్రాంతమంతా ఒకప్పుడు ఆర్తివాళ్ళ మిరాసి. అందులో కుడుములోళ్ళకి భాగాలు ఉన్నాయి.

అర్తివాళ్ళలో ఎలుగుబుడసగాళ్ళు అసలువారు. వారు ఈప్రాంతం మొత్తం ఆక్రమించుకుని ఉన్నారు. మఱ్రిపాలెం, తెలుగు రాయల చెరువు, దద్దనాల, అల్లిపాలెం వీళ్ళ మిరాసిగా ఉండేది. వాళ్ళ మిరాసిలో ఎవరైనా చఱ్రిలో తేనెలు తీస్తే, వీళ్ళు దేవరకు మొక్కేవారు. అయితే అర్తివాళ్ళు, తండ్రీకొడుకులు మాత్రమే ఉండేది. కుడుముల వాళ్ళ కుటుంబంలో ఎక్కువమంది ఉండేవారు. ఎలుగుబుడసగాళ్ళకి దాసరివాళ్ళ పిల్లనిచ్చారు. దాంతో దాసరోళ్ళు బావమరదులు అయి ఎలుగుబుడసగాళ్ళ దగ్గరే ఉండేవారు. వీళ్ళంతా కలిసి బంగారుచేమలో ఉండేవాళ్ళు (పెద్దచేమ), పెద్దమంతనాల, దద్దనాలపట్నం పెద్దపెంటలు. తుమ్మలబయలు, చింతలపెంటలు అప్పుడులేవు. రోడ్డు సౌకర్యానికి ముందు మాత్రమే ఈ పెంటలు ఏర్పడ్డాయి. ఈ పెంటలలో చెంచులు పెద్ద చేమనుండి వచ్చినవారే.

చేనులో ఉంటున్న ఎలుగుబుడసగాళ్ళకి బఱ్రెలు ఎక్కువగా ఉండేవి. జొన్నచేలు ఎక్కువగా వేసేవారు. దాసరివాడిని చేరదీసి 'ఎలాగో నువ్వు నీబావని, మామని మాకు అప్పగిస్తే, వాళ్లని చంపి కుతుపసఱ్రినుండి చింతలవరకు నీకు మిరాసి ఇస్తాము. ఎలాగైనా వాళ్ళిద్దర్ని చంపేందుకు సాయం చేయాలయ్యా' – అని మిరాసి ఆశపెట్టారు. దానికి దాసరివాడు సరేనన్నాడు. అప్పటినుండి ఈ తండ్రీకొడుకులు ఎక్కడ దొరుకుతారా అని కాపలాకాశారు. ఆ సమయంలో ఎలుగుబుడసగాళ్ళు వేసిన జొన్నచేలు బాగాకాసి కోతకు వచ్చి ఉన్నాయి. అప్పుడు దాసరోడు ఒక రాత్రిజామున ఎలుగుబుడసగాళ్ళ బఱ్రెలను మొత్తం జొన్నచేలోకి తోలి వదిలేవాడు. మళ్ళీ బావదగ్గరకు వెళ్ళి నీ బఱ్రెగొడ్లుచేలో పడ్డాయి. ఇప్పటిదాకా కాపలాకాశాను. ఇంకెంతసేపు కాయాల? మీరు తోలి తెచ్చుకోండని చెప్పాడు. ఎలుగుబుడసగాడు బఱ్రెల్ని తొలుకొచ్చి దొడ్లోపెట్టుకొనేవాడు. అలా తెల్లవార్లు దాసరోడు విడవడం, ఎలుగుబుడసడు దొడ్లోపెట్టుకోవడంతో అలసిపోయిన ఎలుగుబుడసడు తెల్లవారుజామున నిద్రపోయాడు. అప్పుడు వెళ్ళి మళ్ళీ బావని కదిలించాడు. అతను పలకలేదు. అప్పుడు దాసరివాడుపోయి కుడుములవాళ్ళకి 'ఇదే మంచిసమయం, అబ్బా, కొడుకుల్ని చంపెయ్యండ్రా' అని చెప్పాడు.

అయితే కుడుమలోళ్ళలో ఒక తక్కెడోడు ఉన్నాడు. (తక్కెడోడు అంటే ఎందుకు పనికిరానోడు) ఈ తక్కెడోన్ని, కొడుకు గుడిసెకు పంపించి, తండ్రిగుడిసెవద్ద మిగతావాళ్ళు కాసుకొని ఉన్నారు. ఈ తక్కెడోడు వచ్చి కొడుకును వూరికే నిద్రలేపి చికాకు చేస్తుంటే, కొడుకులేచి తక్కెడోడ్ని బయటకు ఎత్తుకొచ్చి గిరగిర తిప్పాడు. తక్కెడోడికి అనుకోకుండా చూరులోవున్న కత్తి అందింది (పేసికత్తి–బాకు). వాడు ఆ కత్తితో కొడుకును పొడిచి చంపినాడు. మిగతావాళ్ళు వాడితండ్రిని చంపి తలకాయ నరుక్కొచ్చి దూరంగా కూచొని కత్తి నూరుకుంటున్నారు. ఈలోగా తక్కెడోడు వచ్చాడు. అర్తివాళ్ళ వంశాన్ని లేకుండా చేశామని కుడుములోళ్ళు, దాసరోళ్ళు ఆనందపడి మిరాసిలు పంచుకున్నారు. వీళ్లు పోతూ పోతూ మళ్ళా పగలు(పగ)పెట్టి పోయారు. ఇలేకలేనిసెలలో రెండు సన్నచెట్లను ముడివేసి, ఈ రెండుచెట్లు పడిపోయేవరకు కుడుములోళ్ళకి, అర్తివాళ్ళకు పగలుండాలని ముడివేసి వెళ్ళిపోయారు. ముడివేసిన వేపలు కాబట్టి ముడేపల్లి అంటారు.

అయితే అర్తివాళ్ళకు మగపిల్లలున్నారు. వీళ్ళు సన్న(చిన్న) పిల్లలు. కుడుములవాళ్లు వాళ్ళని చంపడానికి పోతే వాళ్ళకు ఆడపిల్ల బట్టలు వేసి 'ఆడపిల్లలు నాయనా.... ఆడపిల్లలు నాయనా' అని తల్లి బ్రతిమలాడుకుంది. అందువలనే అర్తివాళ్ళు చాలా తక్కువగా ఉంటారు. అర్తివాళ్ళ రెండు కుటుంబాల ముందు, కుడుములవారు 50 కుటుంబాలున్నా భయపడేవారు.

ఈ మిరాసిలో కుంకుళ్ళు, చింతలు, తేనెలలో కొంతభాగం మిరాసిదారులకు చెల్లించాలి. లేకపోతే దేవరకు మొక్కి చంపుతారు. భాగాలుకూడా మిరాసిదార్లకు సగభాగం – మిగిలిన వాళ్ళందరికి సగభాగం. ఈ భాగాలే మెట్టలలో భాగాలుగా ఏర్పడ్డాయి. మెట్టెలలో బయ్యన్న ఏభైపైసల వాటా, చింతల పోలయ్యకు పావలాభాగం, మిగిలిన వారందరికి పావలాభాగం. ఈ భాగాలదగ్గరే పగలు – చంపుకోవడం– అంబులేసుకోవడం జరిగేది. క్రమంగా కుదుపసఱ్రి దాసరోళ్ళ వశమైంది. లింగంసఱ్రి కుడుములోళ్ళ వశం అయింది.

అసలు మిరాసి దాసరోళ్ళది – చిలకచెర్ల. పనకమడుగుల కుడుముల వాళ్ళది. తెలుగురాయల చెరువు, పెంటలను మినహాయించి

మిగిలిన ప్రాంతమంతా అర్తివాళ్ళ మిరాసిగా తెలుస్తుంది. అయితే ఈఅర్తివాళ్ళ మిరాసిలను దాసరోళ్ళు- కుడుములవారు లాక్కొని-సరులు తేనెపెరలు, అటవీఫలసాయాలు, కుంకుడు, చింతలు మొత్తం ఫలితాలను అనుభవిస్తున్న క్రమంలో, నేటితరం అర్తివాళ్ళు, దాసరోళ్ళని కుడుములోళ్ళని చూసి..

'సరులు మావే (తేనెపెరలు మావే)
మాను కొమ్మలు మావే
కుంకిడి చింతలు మావే
తానె, తునికాకులు మావే' అని తమ బాధను వెళ్ళగక్కుతుంటారు.

**మిరాశీ కుటుంబాలు:**

1. బైర్లూటి; ఉత్తలూరి, గుల్ల, తోపి, దాసరి, చిగుర్ల, మండ్ల, గారబొయిన, బరమాల, చందుసూల
2. నాగలూటి; గుల్ల, చరువుల
3. రోల్లపెంట; పులిచెర్ల, బరమాల, ఆర్తి(అరటి)
4. పెద్దచెరువు; నిమ్మల
5. కప్పలజోకు; ఆర్తి, జల్లి
6. చిన్నారుట్ల; పులిచెర్ల
7. మర్రిపాలెం; కుడుముల
8. శిఖరంమెట్ట; మండ్ల

ప్రస్తుతం కోరేరియాగా పిలువబడే ప్రాంతం మహబూబ్‌నగర్ అటు కృష్ణఒడ్డు పట్టుకొని ఇటు ఫరాబాద్ పులిచెలిమ వరకు తోకలోల్ల రాజ్యం. ఏటి ఇవతల వీళ్ళ మిరాసి. అయితే కుర్వకింద కొందరు చెంచులు ఉండేవారట – వాళ్ళు ఆటనిమ్మలోళ్ళు.

నిమ్మలోళ్ళ రాజ్యం మిరాసి ఈర్లపెంట. ఈ నిమ్మలోళ్ళు రాజులు కాని కురవకింద కొందరు నిమ్మలోలు నెమిలీకలు కట్టుకొని ఆటలు ఆడుతూ అడుక్కునే వారట. వీరే ఆటనిమ్మలోళ్ళు. తోకలోల్ల తాత వీళ్ళను చూసి 'ఎందుకు అడుక్కుంటారు రండి నావెంబడి' అని పిలుచుకొని పోయి లింగభేరి ఊరు అడవిని నిమ్మలోళ్ళకు ఇచ్చినాడట.

చింతలలో పెద్దసర్రి, చిన్నసర్రి కుడుములవాళ్ళవే.

వట్టివానిపల్లిలో మాడెపుసర్రి చిగుర్లవారిది.

పెచ్చెరువులో ఏడు సర్రులు ప్యాసర్రి, కిందిసర్రి, కనుగుంట్లసర్రి – నిమ్మలవాళ్ళవి.

నాగుబాముసర్రి, కొరెగానిసర్రి, పికసర్రి, గజ్జెలకొండసర్రి – పులిచెర్లవాళ్లవి.

లింగమయ్య – మల్లలమ్మ దేవతలు.

## తగవులు - పరిష్కారాలలో చమత్కారాలు

**సిక్కేసి చంపుతా:**

చెంచులు చమత్కార ప్రియులు. వారు తగవులు తీర్చే పద్ధతికూడ చమత్కారం గానే ఉంటుంది. పంచాయితీపెద్దలు తగవు పరిష్కారానికి చివరిమార్గంగా ఒకవర్గానికి సిక్కేస్తారు, అంటే 'శాత్రం' విసురుతారు. కోపంవచ్చినపుడు పెద్దలు సిక్కేసి చంపుతాను అని బెదిరిస్తుంటారు. అయితే తగవుస్వభావాన్నిబట్టి దానికి సంబంధించిన విషయాన్నే సిక్కేస్తారు.

గుట్టలచేను-పాలుట్లమధ్యన ఇద్దరుకలసి ఒక మామిడిచెట్టును పెంచుతారు. దానికి ఇద్దరూ చాకిరి సమానంగాచేస్తారు. తూర్పునుండి గుట్టలచేనోడు - పడమర నుండి పాలుట్లోడువచ్చి చాకిరి చేసివెళుతుంటారు. ఆ మామిడిచెట్టు పెరిగిపెద్దదై మూడుకాయలు కాస్తుంది. వాటిని ఎలాపంచుకోవాలి?

గుట్టలచేనోడు - పాలుట్లోడు సమానంగా చాకిరిచేసినప్పటికి పాలుట్లవాడు ఉదయం పడమరనుండి తూర్పుకు నడిచిరావడంవల్ల వాడికి ఎదురెండపడుతుంది. అలాగే సాయంత్రం తూర్పునుండి పడమరకునడచి ఇంటికి పోయేటపుడుకూడా పడమరనుండి ఎదురెండ పడుతుంది. గుట్టలచేనోడు నీడకొచ్చి నీడకెళుతుంటాడు. కాబట్టి పాలుట్లవాడిది కష్టం ఎక్కువగాభావించి వాడికిరెండు, గుట్టలచేనోడికి ఒకటిచొప్పున పంచారు. భార్యాభర్తలు విడిపోయేటపుడు వాళ్ళకి పుట్టిన ముగ్గురుపిల్లల గురించి పంచాయితీ చేసినపుడు ఈసిక్కు వేసి తగవు చెప్పారు.

## అవేశకావేశాలు

మొదట్లో ఇరువలవాళ్ళు 'కురవమీద' ఉండేవారు. తరువాత కొంగలవాళ్ళు వచ్చి ఇరువలవాళ్ళ పిల్లను అడిగారు. పెళ్ళికూతురు మరీ చిన్నపిల్ల కావడంవల్ల పెళ్ళి తరువాత పెట్టుకుందాం అనుకున్నారు. అమ్మాయి పెద్దదైంది. కాని ఎంతకూ కొంగలవాళ్ళు పిల్లకోసం రాలేదు. దీన్ని అవమానంగా భావించి ఇరువలవాళ్ళు ఆ పిల్లను వేరేవాళ్ళకు ఇచ్చి పెళ్ళి చేసారు. అందుకు కొంగలవాళ్ళు కోపగించారు. ఆవేశాలు పెరిగాయి. కొట్లాటలు చంపుకోవడాలు మామూలు అయిపోయాయి.

కొంగలవాళ్ళకు ఒక డప్పు, దాని వాయించే డప్పులోడు, అలాగే ఇరువలవాళ్ళకు కొమ్ములోడు ఉండేవారు. వాళ్ళు ఈ కొట్లాటలో చనిపోయారు. కొంగలవాళ్ళు పిల్లను నరికి తీసుకుపోయారు. చివరకు ఇరువలవాళ్ళ పెద్దమనిషి రెండు వర్గాలమధ్య సంధి కుదిర్చిరారు. శిలమళ్ళిన ఈ డప్పులు, కొమ్ములు, పిల్ల శవం అమరాబాద్ దిండి మధ్యన కనిపిస్తున్నాయి.



# చెంచు 'నుడికారం'

'పొలం పోదాం రారాగెని' – అడవిలోకి వేటకు పోదాము రారా అని అర్థం.

'పొలం పైనదు' – పొలం అంటే అడవి అని, పైనదు అంటే పోయాడని అర్థం.

**వారి సంభాషణ ఈవిధంగా ఉంటుంది :**

పోలంపోవడానికిముందు అంటే(రాత్రి) బాగా మబ్బులో పొద్దుపోయినాక ఆరుగురు, ఏడుగురు కలిసిమాట్లాడుకుంటారు.

'రేపెట్ట పోదాం రా! సెనగడి పొలంమిద్గ సోనగడిసర్రి మిదిన్నసర్లు తీస్‌కేని, జండాకువ్వ మీద్గ, పెయ్యి ఉడుంలను పెట్టుని తుల్‌పూ దుదుర్ పండ్లు పట్లకు కెస్కెని, కొల్లు మీద్ద పెయ్యి కొండముచ్చును ఏస్కెని కుతుప్పుపడి పెద్దచామీద్గ తుమ్మల బేటికి అద్దరంరా!'

ఇలా ముందుగా ఒకరాత్రి అందరు కలుసుకొని ఎటువెళితే మాంసం బాగా దొరుకుతుందో ముందుగా చర్చించుకొని, ఆరాత్రి పండుకొనేముందుకూడా 'పొలం' గురించి ఆలోచిస్తూ, నిద్రలోకి జారుకుంటారు.

'పొలం పేతే ఇంట్కి అస్లాలకి పట్లు ఏమి తీస్కరావా! ఈతగడ్డయా,మొసర్‌తానయా, కన్నుగుల్లతానయా, కిందల్‌ర్గలా,తువకుదురుల్ పండ్లే, మెర్లిగింజలా ఏమితెస్తే పట్లు బాగా తింటరు–ఇంతకి దావరి మొక్కొని పేతే అన్ని బాగ్నే జర్గతవిగెని ఇంకనిద్రస్తుందిగెని కండ్లు మూసుకెంట్నిమి, అర్ద్రాయ్ అప్పుడే తెల్లారింది. నాక్‌మెల్క రాలేదు.గిచ్చువిండే ఓర్ బావా! తెల్లారింది లైయ్‌రా! నీపెండ్లంని లేప్‌రా! బువ్వంతది తొందర్గ పోదం మల్ల పందల్‌కాడ అద్దాం అససా లెయ్యా! బువ్వొంద్వు లెయ్యా! పెద్దింన్నే పొలం పోవ్వాలా.

తాల్‌ర! కెంచేపు నిర్దస్తుంది. నీకెప్పుడు పోలంగేని! మందం గొద్దుదానా, అడ్‌విలోని ఒంటరి పందిలాగ గుర్రుపెట్టి పండుకెన్నదే, నాగిన కోపమొచ్చిందంటే నీకు దమ్మిడి గుద్దాల్‌పడ్తవి.

తాల్‌రా లేస్తున్నను తాల్‌రా! అర్ద ఈపడ్చుడు గుడ్డలలో ఏర్గినదు! మందల నీవ్‌లెయ్యా!

ఓర్ బామర్దీ ఏందర్రా ! మీచెల్లల్ మకుర్‌పట్టి నిద్రలేయ్యకుంద్రా! ఆ....అట్ట కుదుమ్‌రా ఉడుమున్ కుమ్మినట్లు మడ్ మీత ఒక్క గుద్దుకు లేస్తుదీ.

ఓర్ బావా ఏమిర్రా బువ్వంది! ఓఅయ్యింద్రో మీముక్కము, పెద్దిన్నే లేసి ఉండింది మా యింట్లో తిని పోలం పోదాం రారా! అక్కడుండ్‌గేని రారా మొకం కద్కుందువుగెని– అస్తుంన్నంతాల్ రా!

అస మీ తమ్మున్‌కి చెంచున నీళ్ళు యియ్యా. బువ్వతిని పోలం పోతమచా! పెండల్ కాడన్నె ఇంట్కిస్తము. ఓడ సమీ రారా! అక్కడుండ్‌గేని ఇద్ద నీళ్ళు ఇటియ్యక్కా కాసిని మొకం తడ్పుకొంటాను

ఏయ్యానీవు అన్ని నీళ్ళు ఇచ్చి ఇడ్‌కిరా. ముందు బువ్వ ఆరెద్దువు. అస్తున్నం తాల్‌రా!

కాదకారం లా కరపాకు ఏస్నవా? ఎసినన్‌సూడ్రా! అంద్కేకారం మంచి ఆసనస్తుంది! సరగారి ఇంకా ఏంద్దో ఎసినట్టువు!

అదరా మొర్లిగింజలు రా! నీరేసినాన్! అట్టలే కారం బాగుంది. ఒక బామ్మర్దే, తొందర్గ రారా మీయక్క బువ్వా రేసింది. మిర్లిగింజల కారం నేరింది.

కూకోరా అర సామీ బువ్వ కావాల్సిస్తే అడ్గురో! కడ్పునిండా తినండి – పొలం పెయ్యటోలు మల్లు రాత్రికి అస్తరు.

'ఏందరా అప్పుడే అచ్చినారు. ఏంరా అంకా! కాదా రాత్రిబావ పొలంపోదమన్నాడు – అయితేంగేని కెద్దిగ బువ్వ తిందువుగెని రారా మీ బావ బువ్వ తింట్నమ్' ఒద్దక ఇంట్కాడ్ తిని అచ్చినను.

ఒక బామర్దే అంకర ఆ పంచన గెడ్డలుందిర సూ(డేకెద్దిగా సేర్రా!

నేను గెడల్ నూర్తన్గెనీ ఓ కుక్కలకి.... బువ్వ కలిపెయ్యమన్రా పెయ్యమన్రో!

అక్కని అసకుక్కలకి బువ్వపెయ్యా! పోస్తను గెని నీకు బువ్వ సరపెయ్యిండరా. అప్పుడే లేసినవు!

సరిపెయ్యిందిగె ఆడబ్బంబులు ఇటియ్య అంబుల్నూరాల్ను! ఒర, బామ్మర్ది నీవు తిని కుక్కలను తొల్కొని ఆ నెమల్చెట్టి కిందర అంబుల్నూర్తుంట, మా అంకడు అక్కడ్నే ఉన్నాడు, పోతున్నారారోవ!

అస్తన్ పా!

ఏందే నెమల్చెట్కాడ్ నల్లురున్నారు. ఆ... ఈలా ఏమ్రాముందల్నే అచ్చినరి. ఏల్రా మే కుక్కలు ఓ నాగడ తోల్కొస్తనని ఇంటికి పెయ్యినాదురా.

నీ బామ్మర్దేది ఇంక రాలేదు కాదురా ఆలక్క ఆంకి బువ్వ పెట్టింది ఇంట్కాడ్ బువ్వ తింటున్నాడు - అచ్చుటప్పుడు కుక్కల్ని తోల్కొస్తడు.

ఆడొొస్తున్నడుగెని......అందరు అంబుల్ నూర్కెన్నరా! గెడ్డళ్ళు నీరినారా! ఏందర్రా ఆ వరల్లోనికత్తులు నీర్నరా!

అన్నీ నూర్కున్నాం.....నీదే ఆల్చం.

ఆడస్తున్నడు నా బామర్దీ కుక్కలను తేల్చికని

ఉజ్జూ............ఉజ్జూ...........కూర్............కూర్.............

ఉజ్జూ.........................పుల్లక్క ఉజ్జూ..............

ఆపెద్ద కుక్కరా, బాడ్డగాడు అది రాకుంది. ఆలవి గేని పెద్ద కుక్కలు అస్తున్నవిగేని అందరచ్చినరరా!

సాల్ అచ్చినర్గెనీ కుక్కలన్నీఅచ్చినవా! మే పెద్ద గందు రాలేదురా!

అది రాద్గేని పాం పోదం ఉన్న నాల్గు చాల్గెని ఆ అల్లిమట్టంమరి రారా!

ఓర్ నాగ, నీవు పైగ కొండమ్మటి రారా!

గుర్వా, నీవు ఈ పన్నమటి రారా!

ఒర్గుర్వా, నీవు ఆ కురవమ్మటి రారా! నేను ఈ మడమ్మటి పడి ఆ గుండ్ల కుర్వ మిద్గ బండసర్కులమ్మటి ఏమన్నా కిందేళ్ళు, కూరపందులు పండ్కిన్నవేమో సూసస్తను!

మ్యాంచిని మ్యాంచిని సూస్కొనిపండి

మల్ల తిక్క తీగ తెక్కరి కాడ్ పద్తరు- మతి పోతది- సరెగెని భద్రంగా సూస్తరండి- ఏదన్నా ఎల్తే కుక్కలను ఉసగొల్పండి.

ఏంద్రా దబ్బదించు! కత్తి, బాకున్నాయా!

ఆ .... అన్నీ ఉన్నవిగెని నీవు మాట్లాడకుండే ఆ బండసరదగలమ్మడి బాగా సూస్తరారా! పెద్ద పాములుంటాయ్- కొండశిల చిన్న దబ్బ కాదురా... అది డొంకేస్తది. అది డొంకేసి కదరా అప్పుడు ముతకనుమ పి(ర పట్టనది. అందుకే బాగా రారా! సూస్తా.

ఏందబ్బా చానా సూపయ్యింది. ఎక్కడ్ అల్కిడిలేదు.

స్కూ......ఉస్కూ......ఉస్కూ.......ఎల్లిపాయా.......ఉస్కూ గండూ ఎల్లిపాయె పట్టు! ఓరి బావా మంతా, నీకెళ్లే అస్తంది కొండగెర్రె!

ఆ.......ఆ.......ఉస్కూ.......ఉస్కూ.......పుల్లక్క పట్టూ న్యీంక

ఓర్ నాగ అస్తుందిరో కొండగెర్ర ఆ కుక్కలను ఉస్కుగెల్పి నీవు దబ్బదించుకో..... అచ్చిందాని అచ్చినట్టే అయ్యి!

ఆ.......అంక అక్కడేందో గొంతున్లే అప్పింది. కుక్కలు కొండగెర్రను పట్టినట్లుండని....... ఏరా దబ్బున!.......

ఓర్ మంతా! మనమ్మట్టినవి రారా ఆ కుక్కలాకు తియ్యండి.....ఇక పడ్డమట్టుకు చాల్గెవి....అర్రాయ్ ఆ కుక్కలకు అట్ట తన్రా మీతి మీద ఇయాలికి ఇది సరిపోతది గాని దీని ఎత్తుకోరా..... ఆ గనికుంట బండ దగ్గర దాన ఉంది. అక్కడ దీన్ని కోసి కుప్పలేసుకొని ఈర్గలు, గుండ్క్యాలు, దొబ్బ, ఎన్ను కండ్లు, బాన్గకాల్చుక తిందం!

పొర్రా, మీరు నేను ఈ ఎన్నమ్మటి అస్తను. ఇయాల మీ ఇంటికాడ ఉన్నపద్ద కుక్కకి మందు పెయ్యాల దానికి గాలి సరిగి తెల్సుకుంది..... దానికిసెట్టు పోస్తనే అది దేనినయినా ఏడ్చుతుంది...... సరిగ్గాడ్ంగాని కూడా తెలపదురా పగులైందిఎర్గకుందిరో అందుకే దాన్ని తోల్కచ్చినకూడ దండ్క......పొర్రా!

ఉజ్జూ.......ఉజ్జూ.......పుల్లక్క, కూర్.......కూర్.......ఒర బామ్మర్ది ఒక నాగ, గురవారార్ర కుక్కకు చెట్ట తియ్యాల.......

ఒక్క ఉడం పిల్లనన్నా పట్టర్రా ఆ.......ట్ల.......ట్ల.......ట్ల ఓర బామ్మర్ది ఈ పుల్లక్కగాని తీస్తుంది చూడ్రా.

అక్కడేమన్నా ఉడుంపందుకొన ఉందేమో! ఆ.......ఉస్కూ......పేనియ్యకుఓ....... ఉడుం ర్రో....... ఆ తొర్రన పడ. ఆ దెయ్యమిక్కల కుక్క పట్టదురా – మాన్ తుర్రన్న పడకొద్దది. ఇప్పడు చూడ్రో పైకెక్కి ఆ తొర్రని నర్కాల. అయితే గాని మంతు బావా కుక్కకు చెట్టు పెయ్యాలన్నావు. ఈ తొర్రనపడిన ఉడుం పిల్లయితే సరిపోతదిరా. నీవు ఎక్కి నరుకురో!

ఎక్కుతున్న గాని గెద్దలిటియ్యురా. నీవు ముందెక్క తర్వాత అందిస్తాను. బాగా పట్టుక్కొర్రో భద్రా... చిన్చాం భద్రం... వాళ్ళు ఆ కొమ్మ మీద పెర్రూ.....ఆ చిన్నరిల్ల పల్కిని ఆ పెద్ద కొమ్మమీద పిర్రలు ఆనించి సదుర్గ ఇంటి నరకు–

ఆ పైన్నే ఉందిరా!

మలపట్టి మొడమీద గుద్దురా కాళ్లు ఇర్చి కిందపడెయ్యి! నేను పట్టుకొంటను.

ఆ ఉడుం నక్కిల కింది నక్కిలి ఇచ్చి ఆ మాను చక్కలకేసి రుద్దురో మల్ల కర్చుతది.

ఇదిగో పట్కొని అన్ని దిద్దనన్గెని నీవే చేత్తో పట్కో కింద పడిందన్కు ఆ కుక్కలు పడ్తవి. మల్ల కుక్కకుచెట్టు పెయ్యడాన్కి కుదర్ది.

నీవు చిన్నగ దిగిరారా!

ఆఆర్నెలగుండం దగ్గర సదరంమీద పుట్ట మీదమెల్ల చెట్టంది. అది కుక్కకు వేసేప చెట్టు– ఇంకోకటి నల్ల కొండ దగ్గర సర్పలోఉంది. పండి! ముందల, ఆలు ఆ దోన దగ కొండగెర్రనకేసి ఆరుసుంటారు. ఈర్గలన్న తిందమ్గాని ఆ సార్వమంట దిగురా....గజ్జ బండ దొనస్తది. ఆ కింద్కి దిగి అళ్ళనుపిల్చు:, పలుకుతారు.

ఆకులోన నల్ల అన్న అంటుంటారు. పెయ్యి తింద కద్పుల కాలుతుంది. తొందర్గ దిగర్రా!

ఓర ఈర...ఓర ఈరోయ్.....

ఓయ్.... ఈ దొన కాదున్నమురో....... చిన్న దిగండి.......నల్ల అండినము రారో! తిందురుగానీ.... ఆ కుక్కలన్నీ అస్తవా?

ఆ! అస్తవి..

ఏందరా ఇంతాల్యము కాదురా ఆడ మొర్లి మాకున ఉడుంపిల్ల పడితే దాన్నిసర్కేనీ అస్తిమి. ఈదు మంతదు కుక్కకు చెట్టు పొయ్యాలంటే.

కాని ర్రా తొదర్గ తిన్నండి పోదాం ఆ పెద్ద మట్టన అల్లిండ్ల బీరపండ్లు, పట్టకు కొస్కెని, కుక్కకు చెట్లు తీస్కెని పోదాం.

ఆసయ్యా! ఆ బుడ్డ బురుచు ఆకులలోపెట్టి ఆగుమ్మడాకు చుట్టుకోరా! మల్ల ఆ బీరీగ ఊడ పర్గతది.

ఏమ్రా అందరు కటినరా! ఆ బర్కన పడి పార్ర్రా! మేము నల్గరము కుక్కకు సెట్టు తీస్కొని పడ్గాలకుంటన తీల్తము. ఆ సరేగాని పెండి.

ఈ కొండసదరం అంమటి పార్రా దిరీడనేచెట్టుంది.... తాల్ ర్రా... మందలపుట్టమీద ముల్క చెట్టు ఏరు తవ్వికస్తము... ఆ తర్వాత ఈ చెట్లు తర్దెంగని...

ఏంరా మంతో అప్పడస్తవి.

ఈడనే దెర్కినదిరా అదు అమ్మటిస్థిని...

ముందు చెట్టు తవదంరా!

... ... ...

ఈ విధంగా వారు ఏ ప్రాంతం వేట చేస్తే ఆయా కొండ పేర్లను వాగులు, సెలమలు వంటి నీటిసౌకర్యంగల ప్రాంతాల్లో కుందేళ్ళు, కొండగెర్రె వంటిచిన్న జంతువులను వేటాడే సందర్భంలో పై విధంగామాట్లాడుకుంటూ, వేటతోపాటు పట్లకు పండ్లు, తేనెగడ్డల వంటివి పట్టుకెళ్ళాలని ఆరోగ్యంగా ఉన్న కుక్కకు చెట్టుమందేసి బాగుచేయాలని, వేట సందర్భంలో బావబావమర్దులు ఇలా, పిచ్చాపాటి మాట్లాడుకుంటారు.

.. .. ... ..

కుక్కకు వేటాడే విధం, వాసన తెలియడానికి ఉపయోగించే చెట్టు వేర్లను తవ్వేటపుడు జరిగే విధం:

“మంతా! ముదల్రార నీవు ఆ కెయ్యకెట్టతో ఆ ఏరు తవ్వ్రా”

ఆ ఎవ్వరూ మాట్లాడకాకర్రా! నేను తవ్వి ఆనేర్లునోటపట్టి ఇదిలిస్తుంటాను మల్ల పడ్కొని ఇయ్యకుంటను.... అప్పుడు మీరు “కుక్కాకుక్కా పట్నమటుకు చాల్ని తీయ్... తీయ్...అని చిన్నకెట్టెలతో నన్ను కొట్టర్రా!

సరగానీనీవు కాని మర్రా

ఆ! కుక్కలు తీయ్.....తీయ్...చాల్గెని పట్నమటుకు ఆర్రాయ్ పట్నికెనితీయ్యదు....... ఆ ఉండకొట్టుర్రా.. ఉడకొట్టుర్రా”

(అంటే అతను కుక్క వలె ఆ ఉడుం లేదా ఇతర జంతువులను పట్టినట్లు నటిస్తూ... ఆ చెట్టును విదిలిస్తుంటాడు... ఆవతల నలుగురులో ఎవ్వరూ నవ్వకండా అతని నోట్లోని చెట్లును ఊడదియ్యాలి. అలాతీసిన చెట్లను ఒక ఉడుం పిల్లకాళ్ళు, తోక మరి పుట్ట మీద మొలక ఏరు మొత్తం కలిసి ఒక ముద్ద మెత్తగా నూరి కుక్కకు ఆరోజు రాత్రంతా అన్నంపెట్టకుండా, నకనకలాడే ఆ కుక్కకు, ముద్దలు తయారు చేసి పెడతారు. ఆకుక్క మరేమి ఆలోచించకుండా బుక్కున ఆ చెట్టు ముద్దలను మింగుతుంది. అలా మూడు అన్నం ముద్దలు వేస్తాడు.)

ఆ రోజు పులుసు తగలకుండా కుక్కకు గంజిజావ, అంబలి, సద్దసంకటి ఉప్పేసి కడుపునిండా పెడతారు. అలా ఆ ఉడుంచెట్టుమందు పెడతారు. ఆ మరుసటిరోజే కుక్కను మళ్ళీ పొలం తోలుకుపోతారు. అప్పుడు కుక్క అన్ని పదార్థాల వాసన, ఆకలి ద్వారా అన్ని జంతువుల వాసన పసిగడుతుంది. ఈ విధంగా ‘ఉడుంచెట్టు’మందు కుక్కలపై బాగా పనిచేసి ‘పొలం’(అడవి) బాగాచేస్తుంది. చాలా చురుకుగా ఉంటుంది. అప్పుడు

కుక్కపైయ్.... ఆ కుక్కనే, తీయ్ అంద్కుర మంతా అంద్కరా.... అని తింటాయి... తారా... అంట్లను తంద్రా!

ఊ దెంగిన్ గాని పార్రా!

బావా! సరిగెని ఈతగడ్డ నర్క పట్టని,మల్ల ఆలు ఏయ్ తీస్కరాలేదని అల్లతరు ఓర బామర్ది ఆ తమ్ గెడం తీస్కరారా! ఈత గడ్డనర్కల్ని, కెద్గి బాగ సీచి నర్గి గెడ్డల మత్తగుంది.

ఈ ఈతడ్డలను పంది తిన్నట్టుంది! చాగ్ర గొడ్డుది... పాడ్గ తిన్నది

అక్కడే పేన్‌గెన్ రారో! ఓ కాసిన్ నంర్కినన్‌గన్ ఆ మెర్లిమాన్ కిందమెర్లి గింజలు రాలుంటయ్ పరపోదాం.

ఆ అస్తున్నంపరో! ఓ.... మెర్లిమాన్ రిల్లిమీద కొండప్రేప్‌డు ఇన్నగ ఏగ్రా!

ఈ విధంగా చెంచులు మాట్లాడుకుంటూ 'పొలం' పోతారు.



# చెంచులు – ఋతువులు

**జనవరి** ఆకురాలు కాలం – గడ్డిముల్లు రాలు కాలం

January Winter - Trees shed leaves and grass bears thorns

తప్సిజిగురు(Sterculia urens), కొండగోగు జిగురు,

మారెడు గడ్డలు Nannari (పాలగడ్డలు) (Sugandhipala, Hemidesmus indicus, Indian Sarsaparila),



దోర చింతపండు(Ripe Tamarind) బూడిదలో అద్దుకోని తింటానికి,

ఉసిరికాయలు(Indian Gooseberry) అమ్మటానికి, జీడి గింజలు,

జీడిపండ్లు(Anacardium cocidentale, Wild Cashewnuts),

పచ్చిమాడప గింజలు(Unripe Adda seeds, Bauhinia valhi) ఆహారం.

**ఫిబ్రవరి** ఆకురాలు కాలం

February Winter - Trees shed leaves

తప్సిజిగురు Gum karaya, కొండగోగు జిగురు (Cochlospermum religiosum),

మారెడుగడ్డలు (పాలగడ్డలు), ఉసిరికాయలు (Amla, Phyllanthus emblica) అమ్మటానికి,

కుంకుడుకాయలు (Soap nuts, Sapindus emerginantus),

చింతపండు, జీడిగింజలు, జీడిపండ్లు పచ్చిమాడప గింజలు (ఆహారం).

**మార్చి** చిగురాకుకాలం

March Season of Tender leaves

తప్సిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు, (పాలగడ్డలు) తీసిన పండు అమ్మటానికి,

ఇప్పపూవు (Mahuva, Madhuca longifolia) ప్రారంభం మొగ్గలు వేయటం,

కుంకుడుకాయలు అయిపోతాయి, ఎండు మాడపగింజలు (Bauhinia Vahlii) ఆహారం.

**ఏప్రిల్** గడ్డికాలుకాలం

April Season of grass fires





తప్సిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు (పాలగడ్డలు),

ఇప్పపూవు పడటం (కురవటం) ఇగురాకు తేనె(honey comes from tender leaves) వస్తుంది.

చిల్లకాయలు (Clearing nuts, Strychnos potatorum) చేపలు పట్టుటకు కాలువ మడుగులలో కొట్టి కలుపుతారు.

పెద్దమొర్రిపండ్లు, చిన్నమొర్లిపండ్లు (సారపప్పు) (Chironji, Buchanania axillaris) వస్తాయి.

తునికిపండ్లు (Ebony, Diospyros melanoxylon), ఎండుమాడప గింజలు (ఆహారం).

**మే** గడ్డికాలుకాలం

May Season of grass fires



తప్సిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు(పాలగడ్డలు), ఇప్పపూవులు అయిపోతాయి–కాయలు కాస్తాయి.

ఇగురాకు తేనె వచ్చును. పుచ్చారి(Bauhinia racemosa)పూత తేనె, చిల్లగింజలు అమ్ముకుంటారు.

విస్తరాకులు(Adda leaves, Bauhinia valhi), నెమ్మి(పాల)పండ్లు (Milk tree,

Manilkara hexandra), ఎలుగుకాలము a time of bear moment.

పెద్దమొర్రిపండ్లు, చిన్నమొర్లిపండ్లు వస్తాయి. తునికిపండ్లు వస్తాయి.

**జూన్** తొలకరి

**June** Early Monsoon

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు (పాలగడ్డలు),
ఇప్పకాయ పప్పు అమ్ముకోటానికి వస్తాయి. మురికిడిపూత తేనె పల్చగా ఉంటుంది.
చిల్లగింజలు బురద నీటిలోని(తాగునీరు) శుభ్రం చేయడానికి వాడుకుంటారు.
విస్తరాకులు, నెమ్మిపండ్లు (ఎలుగులకాలము) తునికిపండ్లు,
లేత దేవదారికూర (Bastard Sandal, Erythroxylum monogynum) తినటానికి.

**జూలై** వానాకాలం

**July** Rainy Season

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు (పాలగడ్డలు)
ముష్టిగింజలు (Snake wood, Poison nut, Strychnos nuxvomica),
వానాకాలం పూతల తేనె వస్తుంది.
మురికిడి (మురికితుమ్మ, కంపుతుమ్మ) (Fragrant acacia, Acacia farnesiana),
కోరింద(Acacia torta), మొదలగుపూతలు. విస్తరాకులు, నెమ్మిపండ్లు (చివర అయిపోతాయి).

**ఆగష్టు** వానాకాలం

**August** Rainy Season

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు(పాలగడ్డలు), విస్తరాకులు, మొసరు(Apis fabricius) తేనె దొరుకుతుంది.

**సెప్టెంబరు** మాగికాలం

**September** Early Winter

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడు గడ్డలు (పాలగడ్డలు), మాగికాలం. గడ్డిపూత తేనెలు దొరుకుతాయి.
సరితేనె(Apis dorsatta), తొడిదితేనె(Apis cerana), మొసరుతేనె(Apis fabricius) దొరుకుతుంది.
జున్నుతేనెలు(Apis florea) కూడ బాగా దొరుకుతాయి, విస్తరాకులు.

**అక్టోబరు** మాగికాలం – ఎలుగుల భయం

**October** Early Winter - Fear of Bears

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడుగడ్డలు(పాలగడ్డలు), మాగికాలం.
గడ్డిపూత తేనెలు దొరుకుతాయి, సరితేనెలు, తొడిదితేనె, మొసరుతేనె దొరుకుతుంది.
జున్నుతేనెలు కూడ బాగా దొరుకుతాయి.

**నవంబరు** చలికాలం – ముదురు గడ్డి

**November** Winter Season - Coarse grass Season

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడుగడ్డలు (పాలగడ్డలు), లేతచింతకాయలు.
మొసరుతేనె మాత్రం తినటానికి దొరుకుతుంది (పాతమొసరు).

**డిసెంబరు** చలికాలం – గడ్డిముళ్ల కాలం

**November** Winter Season - Grass forms thorns

తప్పిజిగురు, కొండగోగుజిగురు, మారెడుగడ్డలు (పాలగడ్డలు), ముదురు చింతకాయలు, లేత ఉసిరికాయలు,
మొసరుతేనె మాత్రం తినటానికి దొరుకుతుంది (పాతమొసరు).

## SEASONAL PHENOMENA IN FLORA

Most striking phenomena in the flora of this forest is deciduous character of most of the species starting from December and extending to March. There is marked difference in the phonological characters of hill flora and plain flora.

Flora in valleys is either semi-ever-green or moist deciduous in nature. The altitude and perennial water sources also create similar condition. In these areas the leaf fall and sprouting is delayed as well as flowering and fruiting. This phenomena starts one to two months late compared to dry tracts. Emblica fruits are ripe by November Zizyphus fruits by January. By February, Cochlospermum and Butea spp start flowering followed by Cassia fistula and Teak. The forest gains a coloured look with these, white, yellow and pink flowers. Again by April every year the Chloroxylon throws cream white blossoms over the valleys as a carpet. By this time most of the Acacias also flower and many trees start bursting into young leafy buds ejecting colorful festoons of various shades. Mohwa flowers, in March, shed their corollas for the benefit of man and beast alike. Fruiting follows from March to Jene. Tendu, Grewia, Gardenia, Mohawa, Cassias, Buchanania, Neem, Feronia, Ficus, Sizygium etc., fruit supplement the shortage in fodder supply for number of wildlife in pinch period.

By monsoon break the creation comes down from tree canopy to ground flora. The herbs sprout, grow flower and fruit in a short span of three months when green grass siverts attention of wild animals from these herbs. In this season, Carissa, Canthimum, Flacourtia, Capparis species come to fruiting.

The nature’s cycle of seasons caters to small and big species alike. Leaf fall, leafing, flowering, fruiting and seed dispersal through strong monsoon winds, animals and birds, through distinct seasons, create dynamic life cycles in the plant communities or biomes. The biological urge like feeding, breeding and care of young are well attended. Generally leaf fall induces a procreation environment in cold season and start of monsoon induces baby boom all over.

*Management Plan, Nagarjunasagar - Srisailam Tiger Reserve, 2000-2005*



# నీళ్ళకోసం పాట్లు

ముండ్ల చెట్లు పరికి, రేగు, ఏనుగు పరికి, బలుసు, కలివి పండ్లు కోసేటప్పుడు జాగ్రత్తగా కోయాలి. లేకపోతే చేతికి ముళ్ళుగుచ్చుకుంటాయి. అడవిలో ఈ కలివి పండ్లు నీళ్ళు లేని ప్రాంతంలో మాగుతాయి. అందువల్ల చేతికి రక్తం అయితే చాలా కష్టం. కనీసం ఆ రక్తం కడుక్కోవటానికి నీళ్ళుకూడా దొరకవు.

స్త్రీ బయట ఉన్న సమయంలో ఎల్లప్పుడూ నీరుపారే చలమల వద్దకు నీటికోసం వెళ్ళితే నీళ్ళు ఎండిపోతాయని మా చెంచుల నమ్మకం. పండ్లు కోసుకుంటూ ముళ్లు చీరుకుని చెయ్యంతారక్తమైన చెంచు స్త్రీ నీటికోసంతను పడ్డ బాధలు, అగచాట్లు వివరిస్తుంది. భర్త వచ్చి పెద్ద (బండ) గుండులేపి దానికింద నీళ్ళను రక్తం కడుక్కోవడానికి ఇస్తాడు.

"ఏరొంక నీల్లుపాయె – వలచందమామయ్య
గోరు గోరు నీల్లేలేవు – వలచందమామయ్య
గోరుకడ్డ నీల్లులేవు – వలచందమామయ్య
ఏరు చుట్టూ నిన్నే చాపిస్తీ – వలచందమామయ్య
పాటలేని దవ్వలోన – వలచందమామయ్య
దవ్వలోన చుక్కలేవు – వలచందమామయ్య
గోరు గోరు నెత్తరాయె – వలచందమామయ్య

ఎత్తు పట్ట గుండు కింద – వలచందమామయ్య
నీనే తోడ నువ్వేగుప్పా – వలచందమామయ్య
ఎత్తు పడ్డ గుండు కింద – వలచందమామయ్య
నీనే తోడ నువ్వే గుప్పా – వలచందమామయ్య
గోరుకేమో అచ్చినవి నీల్లు – వలచందమామయ్య
గోరు నెత్తర పెయినాది – వలచందమామయ్య" ...గిరిగింజ గిరిమల్లెలు

**చెరువులు, బావులు, ఊటలు**

**<u>నల్లమల (మహబూబ్‌నగర్‌జిల్లా)</u>**

| | చెరువు పేరు | ప్రాంతం |
|---|---|---|
| 1. | రసూల్ చెరువు | బిల్లకల్లు |
| 2. | చింతల చెరువు | " |
| 3. | ఎర్రగుంట చెరువు | " |
| 4. | యాదలమ్మ చెరువు | బాణాల |
| 5. | తెట్టె చెరువు | " |
| 6. | పోతాపురం చెరువు | అప్పాయపల్లి |
| 7. | రాయనోని చెరువు | ఎర్రపెంట |
| 8. | కర్ణమయ్య చెరువు | కారుపాముల |
| 9. | భ్రమరాంబ చెరువు | బౌరాపూర్ |

10. పిచ్చిగుంట్లోని చెరువు ఫరాబాద్

11. కొత్తదంట చెరువు జంగంరెడ్డి పల్లి

12. పండ్లగుంటు చెరువు ”

**అడవి బావులు :**

| | | | |
|---|---|---|---|
| 1. | బసవాపురం మడబావి | : | రాంపురం, పుల్లాయపల్లె మధ్య ఉంది |
| 2. | అడవిబావి | : | బౌరాపురం చెరువు |
| 3. | అడవిబావి | : | ఇర్లపెంట |
| 4. | అడవిబావులు-2 | : | మేడిమల్కల |
| 5. | అడవిబావి | : | పుల్లాయపల్లె |
| 6. | బొరెడ్డిపల్లి బావి | : | వట్వార్ల పల్లి |

**ఊటలు :**

1. బౌరాపూర్ : మామిడిచెట్టు సెలమ, అరటిచెట్ల సెలమ, బొగ్గులేటి సెలమ.

2. రాంపురం : బుగ్గ సెలమ, గాడిద సెలమ

3. అప్పాపూర్ : వంకనేరేడుసెలమ, గుండసెలమ, బుగ్గవాగుసెలమ, బూడిద పల్లెవారసెలమ, తెల్లబండలసెలమ, ఎలగచెట్టువంపు సెలమ, ఉంగుర్తివాగు సెలమ, పాతనీళ్ల కాలువ సెలమ, ఇంపరాతమ్మ సెలమ, దేవతసెలమ, గరుకుగుంత సెలమ, మేడిగుండం సెలమ, లింగమయ్యకాలువ సెలమ.

## మేకలబండ (శ్రీశైలం, కర్నూలుజిల్లా)

**చెరువులు** : 1.రాజన్నకుంట చెరువు 2.రేగులకుంట 3.నీరుకాలకుంట 4.ఎలగల కుంట 5.కైలాసద్వారంకుంట 6.పుల్లయ్యకుంట 7.సన్యాసికుంట (నీరుగంగ) (కింద చేలదగ్గర ఉంది) 8.పీరుగాని కుంట.

**ఊటలు** : 1. మర్రిమాను చెల ఊట 2. మౌనంసామి ఊటు 3. పీరగాని సెలఊట 4. కైలాసద్వారం ఊట 5.మానిక్యమ్మ ఊట 6.పాలధారపంచదార ఊట.

## పాలుట్ల (ప్రకాశంజిల్లా)

**చెరువులు** : 1. ఎర్రకుంటచెరువు 2. గజ్జిబండచెరువు 3. యాపలకుంట 4. కలల కుంట 5. రేలమానుకుంట 6. కుండకాలువకుంట 7. వద్దిచెట్లకుంట 8. కుంకిడి చెట్టుకుంట 9. రాలకుంట.

**ఊటలు** : 1. మోదులమడచెల్మ 2. బుగ్గవాగుచెల్మ 3. బర్లమడగుచెల్మ 4. తాతనపెంట చెల్మ 5. పెద్దచెల్మ 6. చిన్నచెల్మ 7. ఈర్లపెంట చెల్మ 8. ఉరజాల చెల్మ 9. సంజాలచెల్మ 10.మొండానిగుంతచెల్మ 11. గజ్జిబండచెల్మ 12. గుండ్ల సెలకాలువ చెల్మ 13.గర్భగుండల సెల్మ 14. బండచెల్మ 15. బగుంత పెంటచెల్మ 16.కుర్సమానుబండ చెల్మ 17.చెల్చుదొన చెల్మ 18.బీరమాను బండ ఊట.

## గుట్టలచేను

**చెరువులు** : 1.ఏదుల చెరువు 2.ఓటికుంట చెరువు 3.మొక్కమాను కుంట 4. రాగిడి చేనుకుంట 5.పచ్చిపాలకుంట 6.అంకమ్మకుంట.

**ఊటలు** : 1.బుగ్గివాగు చెల్మ 2. కాంద్రేవుమడల చెల్మ 3. మదలగడ్డచెల్మ 4. నిమ్మ తోటబావి చెల్మ 5. మల్లగుండంచెల్మ 6. కొరివిచెల్మలు 7. నూతల చెల్మ.

# చెంచుల ప్రపంచం


చెంచులు
దేవరలు
బయ్యన్న
గురప్పసామి
లింగమయ్య
అంకాలమ్మ
మంతనాలమ్మ
మలల్లమ్మ
మంచిశకునం
దేవరపిట్ట
శత్రువులు
గజ్జెలకొండపట్నం
గజ్జెలకొండరాకాసి
బుడ్డసొరంగాలు
బుడతరాకాసులు
మిత్రులు
గజ్జెలకొండపోతురాజు
మఠంపోతురాజు
ఎల్లగుంతపోతురాజు
సుండిపెంటపోతురాజు
మంతనాలపోతురాజు
తగవరులు
నసాబు
పెద్దమనిషి
మెట్టైతలారి
పిర్రపన్ను
మొసళ్ళకట్ట
నీలగంగ
పందికిరవ
ఇలవేల్పులు
మెట్టెలు
మిరాశీలు
ఉగ్రదేవతలు
మైసమ్మ
(మశమ్మ)
సుంకులమ్మ
పెద్దమ్మ
నూగులమ్మ
అమ్మతల్లి
దుశ్శకునం
అన్నుగోగిద్దు
పెద్దలు
రావగాడు యోగంలోకి పోయిన పెద్దాకుకొండ
రావగాడితొడిది (తేనెపట్టు)
రావగాడి జల్లిగుంతలు (నీళ్ళు
పుట్టించిన ప్రదేశాలు)
రావగాడి దబ్బ (ఇంద్రధనుస్సు)
రావగాడి పెంపుడు జంతువులు (నేదులు)
రావగాడి తీగ
పెద్దరావగాళ్ళు, చిన్నరావగాళ్ళు,
బూడిద రావగాళ్ళు, బుడతరావగాళ్ళు

# కథలలో చెంచులు - చెంచురాణి

చెంచుల్లో ఉన్న సంప్రదాయం కారణంగా ముక్కు మొహం తెలియని ఒక ఆంగ్లేయునికి ఆర్నెల్లు భార్యగా ఉండి, జీవితాంతం భర్తలేక, కొడుక్కి తండ్రిలేక ఎప్పటికైనా తిరిగి వస్తాడని ఆశించి తిరిగిరాని లోకానికెల్లిన వైనాన్ని శ్రీ చింతాదీక్షితులుగారు 'చెంచురాణి' కథలో చిత్రించారు.

శ్రీశైలం వెళ్లే మధ్యదారిలో నాగలూటి గ్రామం ఉంది. ఇక్కడ చెంచులు దారి దోపిడి చేస్తూ, వేటాడుతూ జీవిస్తుంటారు. లచ్చి అనే అమ్మాయి పురుషునితో సమానంగా పనిచేస్తుంది. ధైర్య సాహసాలు కలిగిన పిల్ల. లచ్చి చెంచుతెగకి చెందిన గంగడ్ని ప్రేమిస్తుంది. చెంచులందరికి లచ్చి మీదనే కన్ను. చెంచుల కష్టార్జితం అధికారులు ఏదో ఒక విధంగా దోచుకుంటారు. అధికారులనుండి పంట రక్షించిన వారికి లచ్చినిచ్చి పెళ్లి చేస్తామని చెంచుపెద్దలు అంటారు. గురవడు ముందుకొస్తాడు. గంగడికి కోపం వస్తుంది. గురవడు గంగడి స్నేహితుడు. లచ్చి గంగడు ప్రేమించుకొంటారు. అయినా లచ్చికి గురవడితో వివాహం అవుతుంది. లచ్చి వివాహం తరువాత కూడా గంగడితో స్నేహంగా ఉంటుంది. గురవడికి ఇలా ఉండటం ఇష్టంలేక పంచాయితీ పెట్టిస్తాడు. పదిహేను రూపాయలు గురవడికి చెల్లించి లచ్చిని తీసికెళ్లమని పెద్దలు నిర్ణయిస్తారు. గంగడు డబ్బు ఇవ్వలేకపోతే లచ్చిని సొంతం చేసుకోలేదు.

చెంచు ప్రాంతంలో ఉన్న బ్రిటీషుదొరకి వీరి సంప్రదాయం తెలియదు. గంగడికి సాయపడదాం అని పదిహేనురూపాయలు గంగడికిచ్చి వెళ్లిపోతాడు. డబ్బులిచ్చిన వారికే వివాహం చేయడం వీరి సంప్రదాయం చెంచులందరు కలిసి ఇంగ్లీషు దొర దగ్గరకి లచ్చిని తీసికెళ్లి ఈమె ఇకనుండి నీ భార్య అని వదిలేసి వస్తారు. లచ్చి చాల రోజులవరకు అలవాటు పడలేకపోతుంది. ఇంగ్లీషు దొర ప్రేమణి తొందర్లోనే పొందుతుంది. ఆమెను బెస్సీ అని ముద్దుగా పిలిచేవాడు. బ్రిటీషు దొరని పెళ్లి చేసుకోడం వల్ల చెంచురాణి అవుతుంది. ఇంగ్లీషుదొర ఆరునెల్ల తరువాత తన ప్రాంతానికెళ్లిపోతాడు. తిరిగి రాడు. చెంచురాణికి ఒక కొడుకు పేరు వీరభద్రుడు. చెంచురాణి సముద్రాలు దాటిపోవాలని, ఎప్పడైన వచ్చి తనను తీసుకుపోతాడని ముసలి ప్రాయంలో కూడా, కలవరిస్తూ చనిపోతుంది. కొడుకు వీరభద్రుడు చెంచుపిల్లని వివాహం చేసుకొన్నాడు. సంప్రదాయం కారణంగా ఇష్టమైన వాళ్లకి దూరమై, భర్త లేకుండా చెంచురాణి, తండ్రి లేని బిడ్డగా వీరభద్రుడు జీవిస్తారు. (పేజీ.185)

*...తెలుగు కథాసాహిత్యం - గిరిజన జీవితం,*
*డా.జి.శైలమ్మ, ద్రావిడ విశ్వవిద్యాలయం, 2011*

**"తప్పు సొమ్ము కట్టినవాడికే మగనాలినప్పగించడం ఏ తెగలోనూ లేదు. లేని ఆచారాన్ని చెంచులకు ఈ రచయిత అంటుగట్టి కథ మలుపు తిప్పడం విచారకరం. చాలామంది రచయితలు ఇలాగే తమకు తోచినట్టు వ్రాసి పాఠకులలో విపరీతమైన దృక్పథాలు పెరగడానికి ఉతమిస్తున్నారు."**

భౌమిక్, పి.కె. (సం) 1992. ‘ది చెంచూస్ ఆఫ్ ది ఫారెస్ట్స్ అండ్ ప్లాట్యూఎక్స్: ఎ హంటింగ్ గ్యాదరింగ్ ట్రైబ్ ఇన్ ట్రాన్సిషన్’, కలకత్తా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ రిసెర్చ్ అండ్ అప్లైడ్ ఆంత్రోపాలజి

# ఈ పుస్తకంలో పేర్కొన్న వనరులు, దేవతాస్థలాలు, మిరాశీ, నసాబులు అటవీహక్కుల గుర్తింపుకు సాక్ష్యాలు

పేజి.నెం.

40. బైర్లూటిలో దర్గా, దర్గయ్యపల్లి – వీరభద్రుడిపురం

అల్లిపాలెంలో కోనేరు – గోడలమీద పాము, ఏనుగుల బొమ్మలు

57. సారవ – పళ్ళెం – కూరసారవ

65 కొంకిపుల్ల – గొలుసు

75. సరితేనె తీసే ముందు మేక మొక్కుబడి. సల్లెం = తనేపెర నరికే చక్కకత్తి

78. సుడి – సూది

79. చింతలలో పెద్దసరి – చిన్నసరి కుడుములవాళ్ళవే. మల్లలమ్మ దేవత.
వట్టివానిపల్లిలో మాడెపుసరి – చిగుర్లవాళ్ళది.
పెచ్చెరువులో ఏడుసరులు; ప్యాసరి, కిందిసరి, కనుగుండ్లసరి – నిమ్మలవాళ్ళవి.
నాగుబాసరి, కొరెగానిసరి, ఏకసరి, గజ్జెలకొండసరి – పులిచెర్లవాళ్ళవి.
లింగమయ్య – మల్లలమ్మ దేవతలు

80. పొద్దున ఈగలు మందంగా ఉంటాయి. తేనె తీయడానికి అనుకూలం

83. 1904–1914 ఫారెస్ట్ ప్లాంటేషన్స్ వేశారు – బాగా రాలేదు. పని కల్పించడానికి ప్రయత్నాలు 1925లో నిలిపేశారు. అక్కడినుండి అటవి కాంట్రాక్టర్లు పని కల్పించాలని చెప్పారు.

101. చింతముద్ద – చింతబూడిద + చింతపండు

107. శ్రీశైలంనడకదారి
దక్షిణంవైపు – నాగలూటిగూడెం, పెదనాగలూటిగూడెం, పెద్దచెరువు, బసవన్నగుడి, హాటకేశ్వరం, శిఖరంమెట్ట, శ్రీశైలం
పడమరవైపు – బైర్లూటిగూడెం, రోళ్ళపెంట, పెద్దచెరువు
తూర్పు, ఉత్తరంవైపు – దోర్నాల, పెద్దారుట్ల, చిన్నారుట్ల, కప్పలరోడ్డు, హాటకేశ్వరం, శ్రీశైలం

108. మిరాశీ కుటుంబాలు:
బైర్లూటి – ఉత్తలూరి, గుల్ల, తోపి, దాసరి, చిగుర్ల, మండ్ల గారబొయిన, బరమల, చంచుసూల, తోడ
నాగలూటి – గుల్ల, చెరువులు
రోల్లపెంట – పులిచెర్ల, ఆర్తి(అరటి)
పెద్దచెరువు – నిమ్మల
కృలజోకు – ఆర్తి, జల్లి
చిన్నారుట్ల – పులిచెర్ల

మర్రిపాలెం – కుడుముల

శిఖరంమెట్ట – మండ్ల 1966 నుండి మెట్టమిరాశీ బంద్ చేశారు.

127. పులిచెర్ల – ఇంటికథ

129. ఇంటిపేర్లు – బంధుత్వాలు

181. వెలుతురునార – కొరిందనార. ముదులువేసి దిష్టికి వాడుతారు.

291. బైర్లూటి – సంకులమ్మజాతర, చిగుర్లవారి ఆడపడుచు.

ఉగాదిరోజు: ఉత్తలూరివారు సంకులమ్మ బొమ్మ తయారు చేస్తే – చిగుర్లవారు మోసుకొస్తారు.

296. అంకాలమ్మ నిమ్మ పెచ్చెరువు, తుమ్మలబయలుదారిలో

298. పాలేరమ్మ, భ్రమరాంబ, కనకదుర్గ, దండుమారమ్మ, మహాలక్ష్మమ్మ, అల్లూరి పాలేరమ్మ, కుంతి పాలేరమ్మ, పోతురాజు వాళ్ళకాపలా పెచ్చెరువులో వెలగచెట్టు కింద ఉన్నారు.

300. పెద్దమ్మ – ఊరిబయట

302. అప్పాపూర్‌పెంట దారిలో గురప్ప బొమ్మ చెట్టుకు కట్టి ఉంది. పండుగకు దించుతారు.

303. భైరవస్వామి – 12 కి.మి. శ్రీశైలానికి

305. ఏడుగురు అక్కలు – మన్ననూరు. ముత్యాలమ్మ, అంకాలమ్మ, ఈదమ్మ, మైసమ్మ, సంకులమ్మ, పెద్దమ్మ, పాలేరమ్మ

306. నందుల వీరన్న దేవత – రుద్రకోట అడవిలో (కర్నూలుజిల్లా)

307. బిట్టిమిడి పెద్దయ్య – దేవరకొండపైన శ్రీశైలంనుండి దోర్నాలవైపు 18 కి.మీ. దూరంలో నిమ్మలవాళ్ళు. చింతలవీరన్న పెద్దమంతనాల, తిరుమలస్వామి పంగుంటగ్రామం.

310. బైర్లూటి లింగమయ్య – మండ్లవాళ్ళు

15 the annual Kumbothsavam ritual during Chaitra Suddha Poornima is performed only by the Chenchus.

39 Siddapuram tank – 2 ponds.

42 Village Allipalem located in deep forest. There is an old well which is called ‘Koneru’ with steps to descend and draw water. Some stone figures of snakes, elephants and fishes are sculptured on the walls of this well. These are reported to be in existence from time immemorial. అల్లిపాలెంలో దిగుడుబావి, శిల్పాలు.

43 Village Marripalem - Nasab tree (under which the sittings of the traditional tribal Panchayat take place at a distance of 2 furlongs from the village. Besides these there is a small pond, which is locally called ‘Kunta’, at a distance of 1 furlong from the village. మర్రిపాలెంలో నసాబు చెట్టు.

110 The Chenchu ‘mirasidars’ camp in the fields with their families and remain there watching the fields up to the expiry of the harvesting period. This process of employing the ‘mirasidars’ as watchmen for their fields is organized collectively by the farmers of a village. రైతులు పొలం కాపలాకు చెంచు మిరాశీదారులను పెట్టుకుంటారు.

225 If a dispute arises between two Chenchu Gudems, the elders of the respective groups convene a meeting at a convenient place, usually under a tree outside a settlement or sometimes in the settlement itself for settling the dispute. The Council of Chenchu tribal elders is locally called Nasab (or Kula Panchayat). ప్రకాశంజిల్లాలో కులపంచాయతీని ‘నసాబు’ అంటారు.

271 The village Pecheruvu, the deities like Rakta Veeradu, Onti Veeradu, Peddamma, Veerabhadrudu, Bhyravaswamy and Mysamma are prayed by the Chenchus for causing harm to their enemies, according to the villagers. పెద్దచెరువులో రక్తవీరుడు, ఒంటివీరుడు, పెద్దమ్మ, వీరభద్రుడు, భైరవస్వామి, మైశమ్మ. వగైరా దేవతలు.

This deity Peddamma is represented by a stone slab under a tree, in the forest, 1.1/2 furlongs away from the village Allipalem.

285 In village Marripalem this deity is represented by a stone slab and is placed under a tree along with other deities like Kanaka Durgamma, Amba (Bhramaramba) Dandumaremma, Mahalakshmamma, Alluri Poleramma, Kunti Poleramma, who are clubbed together. మర్రిపాలెంలో కనకదుర్గమ్మ, భ్రమరాంబ, దండుమారెమ్మ, మహాలక్ష్మమ్మ, అల్లూరి పోలేరమ్మ, కుంతిపోలేరమ్మ రాళ్ళు.

In village Chilkacherla, the stone slabs of Poleramma and Kanakadurgamma are placed on the ground. In the village Pedamanthanala, this deity is represented by a stone slab, which is located 2 miles away from the village.

291 In village Byrluti, Sunkalamma Jathara is performed after Ugadi. i.e, New Years Day. The village headman convenes a meeting of the villagers for fixing up an auspicious day for the ceremony. That date is communicated to all of them. బైర్లూటిలో ఉగాదికి సుంకులమ్మ జాతర.

This deity is represented by a conical stone slab place under a tree. An Uttaluri clan member prepares an idol and a Chigurla clan member carries the idol on his shoulders and keeps it outside the village under a tree, facing the village Poturajupenta, another neighbouring village. A priest is selected on the day, either from Uttaluri clan or from Chigurla clan. Chigurla clan members claim that Sunkalamma is their clan goddess. They celebrate Sunkalamma Jathara throughout the day and the night upto 10 P.M. ఉత్తలూరివారు విగ్రహం తయారుచేస్తారు. చిగుళ్లవాళ్ళు తీసుకొస్తారు.

292 In village Peddamanthanala this deity is represented by a stone slab. It is placed at the outskirts of the village by the side of a big pond. The deity Manthanalamma is also represented by a stone slab. The shrine of the diety is situated two miles away from the village by the side of Atmakur-Dornal road. ఆత్మకూరు-దోర్నాల రోడ్డులో మంతనాలమ్మ గుడి. ఉగాదికి జాతర.

293 Edamma shrine by the side of the Amrabad road which is two miles away from Mannanor. This deity is represented by a stone slab. మన్ననూరు నుండి అమరాబాదు దారిలో ఈదమ్మగుడి.

294 Lingamayya is symbolized by a stone in the forest near Vatwarlapalli. వట్వర్లపల్లిలో లింగమయ్య.

296 Ankalamma is an important goddess. In the villages Chilkacherla, Marripalem and Peddamanthanala, she is represented by a stone slab. In one of the interior villages of Kurnool district, viz., Pecheruvu, she is located 4 miles away from the village towards the road leading to Tummalabayalu. Broken idol still remain there. చిలకచర్ల, మర్రిపాలెం, పెద్దమంతనాల, పెచ్చెరువు, తుమ్మలబయలులో అంకాలమ్మ.

298 Poturaju is represented by a stone slab under a tree in many Chenchu villages. In village Marripalem, he is placed in front of the deities Poleramma, Bhramaramba, Kanakadurga, Dandumaramma, Mahalakshmamma, Alluri Poleramma, Kunti Poleramma represented by a stone slab. చాల గ్రామాలలో పోతురాజు: మర్రిపాలెంలో పక్కన పోలేరమ్మ, కుంటిపోలేరమ్మ రాళ్ళు.

300 In village Appapurpenta, worship of this deity is performed outside a hut located under a tamarind tree. Peddamma is a powerful goddess located outside the village under a tree and represented by a stone figure.

302 In village Appapurpenta Chenchus kept the idol of Gurrappa in a basket hung from the branch of a tree, half-a-mile away from the village. In village Srisailam the members of Tokala clan worship this deity. Bayyanna is represented by a stone slab is associated with the hunting life of the people in some areas.

అప్పపూర్ పెంటలో గురప్ప, బయన్న.

303 In village Srisailam bayyanna is worshiped for gaining individual benefits. Likewise in villages Marripalem and Chilkacherla he is worshiped for individual and family benefits. In these villages he is located outside the village under a tree along with some other deities. The deity of Bhyravaswamy has shrines in the interior forest.

306 The deity Nandulu Veeranna has a shrine at Rudrakota forest area of Kurnool district. The deity of Bottimidi Peddaiah resides on the top of a hill, 18 miles away from Srisailam towards Dornal. He is considered a forest god and is represented by a stone slab. Worship of this deity is represented to the members of the Nimmala clan in the village. రుద్రకోట అడవిలో నందుల వీరన్న.

The deity of Tirumalaswamy shrine in the forest of Kurnool district, 15 miles away from village Byrluti.

310 In the village Byrluti, Lingam was symbolished by a stone outside the village, near Bhavanasi river, 1.1/5 miles away from the village.

311 In the village Pechcheruvu is a Lingam representing Mallayya. There is also a Lingam in the village Vatawarlapalli of Mahaboobnagar district. Veerabhadrudu is the son of Lord Shiva.

331 Chenchu headmen on salary basis. Welfare measures were suspended in 1925 but surveillance against crime continued. In 1940 resumed welfare measures Co-operative land colonization scheme March 1957 in Byrluti, Nagaluti.

335 Chenchu colony at Mannanur - a schedule of wages for fixed for Chenchus working under forest contractors Vattivarla palli colony 1952. Forest department constructed 24 small tanks which were exclusively meant for providing drinking water. వట్వార్లపల్లిలో కాలనీ 1952.

365 Chenchus were encouraged to tend cattle of nearby villages on the wage. తెలంగాణలో మొదటిచెంచు బడి మన్ననూరులో 1946.

351 First school of Chenchus in Telangana in Mannanur 1942.

360 A forest labor co-operative society was started in Mannanur in 1958 to take-up bamboo coupes. వెదురు సహకార సంఘం చెంచులకు 1958.

247 The village Allipalem is located in the interior forest. In this village soap nut trees are located in 3 areas, of which 2 areas were reserved for Kudumula clan families, and 1 for the remaining Pulicherla and Bhumani clan families of the village. This type of traditional right is called by them as Mirasi system. It is said that they have inherited these soapnut tree groves from their forefathers. During its growing season, Chenchus go to their respective areas and each person occupies, some trees by marking them with a cloth or something as their occupancy right. Others are forbidden from touching the tree already claimed by another person. Kudumula Peddodu failed to own any tree as he was very late in claiming any tree he came back to his village being angry and abused all the villagers, including the headman of the village. Pedareddytata, i.e. the headman, lost his patience and threw some stones on the hut of Peddodu. Peddodu came out with a stick in the hand and hit the headman on the right hand. The neighbors intervened immediately and sent both of them to their respective houses. Next day, all the villagers assembled at their usual meeting place. Peddodu and Padareddytata were summoned to the meeting. Peddodu confessed to his offence of beating Pedareddytata with a stick and injuring him. Finally, he had to offer a goat to his opponent as compensation. Peddareddytata offered some trees to Peddodu and told him that they should not quarrel among themselves.

Honey theft; Chigurla Lingadu of village Pullaipalli, placed a cloth under a honey-comb found hanging from the branch of a tree indicating his usufruct right, a conventional practice among the Chenchus. Later on another person called Bianna also claimed the honey-comb and took possession of it. Naturally,

Chigurla Lingadu sought for justice from the headman of the village who is also the offender's brother. But the headman of the village supported his brother's claim. Being dissatisfied with the decision of the headman of the village, Lingadu referred his complaint to the headman of village Appapurpenta (Panchayat area). Tribal elder of the village Pullaipalli were also invited. Finally, the headman of Appapurpenta gave his verdict declaring that Bianna infringed the right of the complaint an by possessing the honey-comb and fined him Rs.20.00. This amount was distributed amongst the members of the local (Pullaipalli) Panchayat.

*...The Chenchus - P K Bhowmic, 1989*

## అనువాదం

247. అల్లిపాలెం చుట్టూ మూడు చోట్లలో కుంకుడుచెట్లు ఉన్నాయి. మిరాశీ ప్రకారం రెండుచోట్ల కుడుములవారివి, ఒక చోట పులిచెర్ల, భూమని వాళ్ళవి. కాయలు కాసే రోజుల్లో చెంచులు ముందుగా పోయి కొన్ని చెట్లు తమకోసం గుర్తించుకున్నట్లు ఏదో ఒక గుర్తు పెడతారు. మిగతావారు ఆ చెట్టు జోలికి పోకూడదు. ఏ చెట్టు అలా సంపాదించుకోలేని కుడుములపెద్దోడు కోపంతో పెద్దమనిషి పెద్దరెడ్డి తాతతో సహ అందరిమీద అరుచుకుంటూ, ఆయన ఇంటిమీద రాళ్ళు విసిరాడు, అందరూ అప్పటికి అతనికి సర్ది చెప్పి పంపించారు. మరునాడు తగవు జరిగింది. పెద్దోడు తప్పు ఒప్పుకున్నాడు. పరిహారంగా ఒక మేకను పెద్దమనిషికి ఇచ్చాడు. పెద్ద రెడ్డితాతకూడా కొన్ని కుంకుడు చెట్లు పెద్దోడికిచ్చాడు.

తేనె దొంగతనం; పుల్లయపల్లి పెంట చెంచు చిగుర్లలింగడు ఒక చెట్టులో తేనె పట్టును గుర్తించి ఒక గుడ్డపేలిక కట్టాడు, తరువాత ఒక బయన్నకూడా ఒక పేలిక కట్టాడు. ఇద్దరూ తగువు పడ్డారు. తగవుపెద్ద బయన్నకు అన్న, అతడు బయన్నను సమర్ధించాడు. అందుకు ఒప్పుకోని లింగడు అప్పాపూర్ పెంట పెద్దమనిషి దగ్గరకెళ్ళాడు. అతడు అందరినీ పిలిచి విచారించి బయన్నది తప్పుగా తెల్పి రూ. 20/- తప్పువేశాడు. ఆ సొమ్ము పెద్దలందరికి పంచిపెట్టారు.

# చెంచుల ఆచారవ్యవహారాలు – గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ

## Customary laws among the Tribes of Andhra Pradesh - TCR & TI

Tribal Cultural Reserch and Training Institute, Tribal Welfare Department, Government of Andhra Pradesh, Hyderabad, March 1992.

చెంచుల హక్కుల గుర్తింపుకు ఆధారాలు

**Social Control**

Every Chenchu village has its own traditional council known as "Kulapanchayat" which is agency to carryout and controls the various activities of the village. The "Kulapanchayat" is represented by one member from each clan of the village. The Chenchus distinguish the offences between the chenchus and offenses between a chenchu and non-chenchu. All intratribal disputes are invariably settled by the Chenchu "Kulapanchayat".

**The jurisdiction of the 'Kulapanchayat'** కులపంచాయతీ తగవులు

1) Elopement 2) Refusal to send the girl to live with her husband after marriage 3) Refusal to bring the wife after marriage by the husband 4) Adultery 5) Petty quarrels between individuals 6) Thefts 7) Disputes over hunting grounds and other lands etc. 8) Breach of religious customs 9) Marrying outside the community fall under the purview of 'Kulapanchayat'. పిల్లనెత్తుకుపోవడం, కాపురానికి పంపకపోవడం/ తెచ్చుకోకపోవడం/ పోకపోవడం/ ఇంకోడిపెళ్ళాంతో సంబంధం, చిన్న తగాదాలు, దొంగతనాలు, కట్టుబాట్లు పాటించకపోవడం, వేరే కులంలో పెళ్ళి.

The Panchayat is presided over by the 'Raju' and 'Mantri' presents the disputes before the council. Then bitter arguments and counter arguments take place, in which the parties scold each other and even come to loggerheads and beat each other which is averted by the Raju. If the Panchayat can not come to a conclusion the following methods are used to settle the dispute. రాజు, మంత్రి, కోలగాడు తగవుపెద్దలు.

1. Direct evidence by those who have witnessed the incident. చూసిన వారి సాక్ష్యం.
2. Oaths - These will be in the name of God or one one's own children. దేవునిమీద ప్రమాణం.

For taking an oath the person takes bath in cold water, goes to the village deity and takes an oath in the name of the deity. Perjury is usually very rare as it is believed to be severely punished in the form of inflicting misfortune, death of self or his children. Alternatively, a person may take oath in the name of the children. He swears in the presence of traditional council as follows.

"Naa Biddala Sakshiga Nenu Yee Tappu Cheyaledu". I swear by my children that I have not committed this offence. 'నా బిడ్డల సాక్షిగా నేను ఏ తప్పు చేయలేదు'

**Peddamanchi:** Besides the traditional caste panchayat and the institution of head man and deputy headmen each Chenchu village or settlement has even today an elderly man called "Peddamanchi", Pedda-Big, Manchi-Man. The literal meaning is gentleman of the tribe. The Peddamanchi usually belongs to the largest clan of the village of the most ancient or early settlers of the village. He acts as a link between the chenchu community and out-siders. The 'Peddamanchi' is to propitiate first the Gods in religious ceremonies bless the newly married, eat and drink first ceremonial occasions. అమరాబాదు ప్రాంతంలో కులపంచాయితి – పెద్దమనిషి పద్ధతి.

కర్నూలు ప్రకాశం జిల్లాలో వలె అటవీశాఖ పెట్టిన పెద్దమనిషి పద్ధతి లేదు.

At present the role of 'Peddamanchi' and 'Raju' are one and the same in Kurnool, and Prakasham districts. But in Amarabad plateau which was under Nizam's rule, no headman was appointed and 'Peddamanchi' represent the tribe in all disputes.

**Economic life:**

Property: The Chenchus have two types of property 1) Community 2) Individual or Family property.

The Chenchus recognize that each Chenchugudem has ascertained tract of the land which belongs to the entire village and in which all members of the village community can gather roots, tubers, fruits, leaves, honey and minor forest produce. In olden days the chenchu villages might have been inhabited by people belonging to one clan when they were living in small bands in the forest, and they might have enjoyed the right over the land. That is why even to say the village lands are claimed by certain clans only. Big honey combs (sarri) which can be collected through collective effort are treated as clan property. Small honeycombs detected by the individuals on tree and bushes helping to those individuals. A person who extracts a honeycomb may collect immediately or he can reserve by making three horizontal markings on the bark of the tree and placing a few twigs at the base of the tree and over them a stone or by tying a cloth to the tree branch. This indicates that some body has discovered the honey comb and no other person will usually touch that honeycomb. However, this rule will not apply to fruits, leaves etc., infringement of the above regulations is believed to be punished by supernatural spirits.

# అంధ్రప్రదేశ్ గిరిజన సంస్కృతి, పరివర్తన

గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణ సంస్థ, 2005

– డా॥ వి.ఎన్.వి.కె. శాస్త్రి

**గ్రామ సరిహద్దు, ఆస్తి హక్కు:**

ఒక్కొక్క చెంచుపెంటకు ఒక్కొక్క సరిహద్దు ఉంటుంది. ఆ హద్దులను ఒక కొండనుంచి కాని, వాగు నుంచి కాని ప్రారంభిస్తారు. అన్ని వైపులా హద్దులు ఆ గ్రామస్తులకు పరిచయమే. ప్రక్క గ్రామస్తులకు కూడా ఆ హద్దులు తెలుస్తాయి. ఒకరి గ్రామ హద్దులోకి వేరొక గ్రామంవారు వెళితే దానిని చాలా తప్పుగా భావిస్తారు. పెద్దపెద్ద కొట్లాటలు అవుతాయి. మా పెంట మీదకి మీరెందుకు వచ్చారు అనుకుంటూ బాణాలు, కర్రలు, కత్తులు, బండలు పెట్టి కొట్టుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. మళ్ళీ ఇరు గ్రామాల వారు పంచాయతీలు పెట్టుకుని తగవు తీర్చుకునేవరకు చిలికి చిలికి గాలివాన అయినట్లు, ఈ తగవులు పునరావృతం అవుతూనే ఉంటాయి. మధ్యలో పోలీసులు వచ్చి పట్టుకుపోతారు.

పెంట లేక గూడెం సరిహద్దులో ఉన్న భూమి, నీరు, అడవి ఆ గ్రామస్తులకే. ఎవరు ఎంత వాడుకోవాలి, ఎలా వాడుకోవాలి అన్నది గ్రామస్తులు నిర్ణయిస్తారు. అయితే ఏదైనా గ్రామ ప్రాంతంలో కరువు ఏర్పడి, వనరులు, త్రాగేనీరు తగ్గిపోతే, కొన్ని కుటుంబాలు వలస వస్తే, ఈ గ్రామస్తుల అంగీకారంతో ఈ వనరులలో కొంత భాగం కేటాయిస్తారు. దీంట్లో కూడా చుట్టాలే ఎక్కువగా వస్తారు. ప్రక్క గ్రామాలలో వనరులు ఉన్నా చుట్టాలు లేకపోతే ఎంత దూరమైనా వెళ్ళి చుట్టాలున్న వేరే గ్రామానికి వెళతారు. ఉన్నదాన్నే పంచుకుని అందరూ బతకాలి అనే ధర్మం ఉంటుంది వీళ్ళల్లో, ఇంతకు ముందు వ్యాసంలో చెప్పినట్లు ఆపద్ధర్మ గుడిసెలు వెలిసేది యిలాంటి సందర్భాలలోనే. శ్రీశైలంకు దగ్గరలోనే ఉన్నా సెనగల బండ, నెక్కంటి ఖాళీ అవటం మళ్ళీ నిండటం, ఒక్క ఏడాదిలోనే నాలుగుసార్లు జరిగింది. అలాగే చిన్నఆరుట్ల, పెద్దఆరుట్ల కూడా ఖాళీ అవుతాయి. తరువాత నిండుతాయి. అయితే చింతల, మర్రిపాలెం లాంటి గూడెలలో మాత్రం కొన్ని ఇళ్ళు ఖాళీ అయి మళ్ళీ కొన్నాళ్ళకు నిండుతాయి. వ్యవసాయభూమి లేక అడవి మీద ఆధారపడే కుటుంబాలే ఎక్కువగా సంచారం చేస్తారు. (పే.57)

**బంక:**

అడవిలో దొరికే ఫలసాయాలు వాటి పెంపకం కూడా సమాజం నిర్ణయించిన కొన్ని నిర్దుష్టమైన సూత్రాల ప్రకారం జరుగుతాయి. దీంట్లో కూడా ఫలసాయాన్ని బట్టి మార్పులు ఉంటాయని తెలిసింది. బంక లేక జిగురు ఇచ్చేచెట్లు చాలా రకాలు ఉంటాయి ఈ ప్రాంతంలో. వీటిలో తెల్లబంక (కరయా బంక) ఇచ్చే చెట్లు (తప్సిచెట్లు) ప్రసిద్ధిగాంచినవి. దీంట్లో నుంచి తీసిన బంకకు ప్రపంచ మార్కెట్టులో మంచి గిరాకీ ఉంది. చెంచులను ఒక్కసారి ఆహార సేకరణ స్థాయి నుంచి అంతర్జాతీయ మార్కెట్టుకు తీసుకు వెళ్ళేందుకు అవకాశం కల్పించాయి ఈ బంకచెట్లు. అలాగే అంతర్జాతీయ మార్కెట్టులో మార్పుల వల్ల, దళారీల వల్ల దెబ్బతినే అవకాశం కూడా ఎక్కువే. కుటుంబంలో జనాభాను బట్టి వారి ఓపికను బట్టి చెట్లను ఎంచుకుంటారు. కొన్ని కుటుంబాలకు 200పైగా చెట్లు ఉంటే, మరికొన్ని కుటుంబాలకు 50 చెట్లే ఉన్నాయి.

ఒకరి చెట్టు మరొకరు ముట్టుకోరు. ఆయా చెట్లు ఆ కుటుంబం ఆస్తిగా పరిగణిస్తారు. ఈ ఆస్తికి కూడా అనుభవించే హక్కు మాత్రమే ఉంటుంది. ఎవరైనా చనిపోయినా, వలసపోయినా, ఓపిక తగ్గినా ఆ ఆస్తిని వేరేవారు అనుభవించేందుకు సమాజం అనుమతి కావాలి. అయతే ఈ మధ్యన బంకకు గిరాకీ పెరిగి, ఎక్కువ ఆదాయం రావడంతో ఈ ఆస్తి కుటుంబ ఆస్తిగా మారింది.

ప్రొద్దున్నే లేచి చిన్న కత్తి, కొంత ఆహారం, త్రాగేనీరుతో బయలుదేరుతారు చెంచుదంపతులు. ముందు కాని వెనుక కాని వారి కుక్క ఉండక తప్పదు. ఈ కుక్కకి చిన్నప్పటి నుంచి చిన్న చిన్న జంతువులు పట్టుకోవడంలో శిక్షణ ఇస్తారు. చెంచువారి పురాణాల్లో కుక్క గురించి కూడా ఉంది. ఒక ఋషి ఆశీర్వచనం వల్ల ఒక కుక్క ఇద్దరు అందమైన ఆడ కవల పిల్లలను కనినట్లు, చనిపోయిన

తరువాత బంగారంగా మరి ఆ పిల్లలకు సహాయం చేసినట్లు కూడా కర్నూలు అడవి ప్రాంతంలో కొన్ని కథలు ప్రాచుర్యంలో ఉన్నాయని 1961 జనాభా లెక్కల సందర్భంలో రాసిన పుస్తకంలో తెలిపారు.

తన కుటుంబానికి కేటాయించిన బంకచెట్ల చెరుదుకు చిన్న కత్తితో గాల్లు పెడతారు. ఇలాగ సుమారు 50 చెట్లకు గాట్లు పెడతారు. ఒకసారి ఈ వైపుకు గాటుపెడితే, మరోసారి వెనుకవైపు గాటు పెడతారు. దీనివల్ల బెరడు మళ్ళీ పూడుకుని చెట్టు చావకుండా ఉంటుంది. కాని తక్కువ చెట్లు ఉన్నవాళ్ళు ఆదాయం ఎక్కువ వస్తుందన్న ఆశ ఉన్నవాళ్ళు, చెట్లు చనిపోతుందన్న అవగాహన లేనివాళ్ళు మాత్రం ఎక్కువ గాట్లు పెట్టి చెట్టునే చంపివేసిన ప్రదేశాలు పెద్దచెరువు ప్రాంతంలో చాలా ఉన్నాయి.

రెండు రోజులకు ఈ గాట్లనుండి బంక రావటం మొదలవుతుంది. అప్పటివరకు కోతులు, దొంగలనుండి రక్షించుకోవాలి. చెంచులు చెట్లకి మంత్రాలు పెడతారని, దొంగతనం చేస్తే ఆ దొంగలు వెంటనే రక్త కక్కుకుని చనిపోతారని కొంతమంది చెప్పారు. కాని నిజంగా జరిగిన ఉదంతాలు మాత్రం తెలపలేకపోయారు. బంక బాగా కారి నేలమీద పడితే చీమలు చేరుతాయి. ఈ చీమలు వేళ్ళని, చెట్లను కూడా తింటాయట. కోతులకు ఈ బంక చాలా ఇష్టం అంటారు చెంచులు. ఇలా వచ్చిన బంకను ఒక రోజంతా తిరిగి సేకరిస్తే 1-2కిలోలు వస్తుంది. అప్పట్లో కిలో 40 రూపాయలు ఉండేది. బంక సేకరణలో వెళకువలు తెలపకపోవటం వల్ల మట్టి కలుస్తుంది. బంక యొక్క నాణ్యత తగ్గిపోతుంది. ఎక్కువ రోజులు నిలవ ఉంటే బంకలో మృదుత్వం తగ్గిపోతుంది. దానివల్ల కూడా నాణ్యత తగ్గిపోతుంది. ఫలితం శ్రమకు తగ్గ ధర రాదు. దీనికితోడు షావుకార్లు చిన్న అధికారుల మాయమాటల తూకాలలో పడి ధర రాదు.

ఈ బంకను బజారులో అమ్మిన తరువాత వచ్చిన డబ్బుతో కొంచెం సారా, కొంచెం తినుబండారాలు తెచ్చుకుంటారు. మద్యం ఎక్కువ అయితే ఉన్నవి అంతా పోగొట్టుకుంటారు. దొర్నాల, శ్రీశైలం, మన్ననూరు గిరిజన డిపోలలో బంక అమ్మిన తరువాత మద్యం సేవించి దారిలో పడిపోతుంటారు.

చెంచులలో ఆస్తి హక్కును 1.అనుభవించే హక్కు, 2.వారసత్వపు హక్కుగా విభజించవచ్చును.

సమాజపు ఆస్తి, వ్యక్తులకు అనుభవించే హక్కు అనేది తరతరాల నుండి వస్తున్న ఆచారం. గ్రామంలో ఇంటిదగ్గర తాతలు నాటిన చింతచెట్టు ఆ యజమానిది. అది ఆ కుటుంబ ఆస్తి, అలాగే వ్యక్తి నాటిన మిగిలిన చెట్లు కూడా అంటే ఒక వ్యక్తి కృషివల్ల పెరిగిన చెట్లు ఆ వ్యక్తి లేక అతని కుటుంబ ఆస్తి అవుతుంది. దానికి వారసత్వపు హక్కు కూడా ఉంటుంది. అయితే అడవిలో భగవంతుని సృష్టివల్ల పెరిగిన చెట్లు (అవి కూడా గ్రామ సరిహద్దులోనే) గ్రామానికి చెందినవి అవుతాయి. చింతకాయలు పక్వానికి వచ్చేవరకు ఊరందరు కాపలా కాస్తారు. అందరూ కలసి దులుపుకొని పంచుకుంటారు. మరొక విచిత్రం ఉంది. ఇంటి ప్రాంగణంలో ఉన్న చెట్టకు పట్టిన తేనెపట్టుకాని, డబ్బాలలో పెంచిన తేనెపట్టుకాని ఆ యింటి యజమానిదే. అడవిలో ఉన్న తేనెట్టు గ్రామానిదే. గ్రామ ఆస్తికి సామాన్యంగా అనుభవించే హక్కు మాత్రమే ఉంది. కాని అడవిలో బంకచెట్లు మాత్రం ఈ మధ్యన కుటుంబ ఆస్తి క్రింద పరిగణించబడుతున్నాయి. (పే.59)

ఆహార సేకరణ స్థాయిలో ముఖ్యమైనది ఏమిటంటే ఏ రోజుకారోజు ఆహారం, ఆదాయం దొరకటం. వ్యవసాయంలో అయితే పనిచేసిన సమయానికి ఫలితానికి మధ్యన కొన్ని నెలలు వ్యవధి ఉంటుంది. ఈ వ్యవధిలో జీవనం ఎలా సాగించాలి అనేది ముఖ్యం. పెద్దచెరువు గ్రామస్తులకు స్థిరవ్యవసాయం లేదు. అప్పుడప్పుడు వ్యవసాయం చేయటం, ఎక్కువగా అడవి మీద ఆధారపడటం వారికి అలవాటు. కొట్టాలచెరువు వెళ్ళేసరికి వ్యవసాయమే వారికి పూర్తి ఆధారం అయింది. అది కూడా ఇంతకు ముందు తెలిపినట్లు అసంపూర్ణ సహాయంతో. కొన్నాళ్ళ తరువాత అటవీ ఫలసాయం తెచ్చుకుందామని ప్రక్కనున్న అడవికి వెళ్ళారు. ఆ అడవి మాత్రం ప్రక్కనున్న గ్రామం అయిన పాలంచెరువు గ్రామస్తుల హద్దులోకి వస్తుందట. వాళ్ళపెంట మీదకి రావద్దని వీరితో కొట్లాడేవారట. ఇక్కడ పరిస్థితులు ఇలాగ ఉంటే, అక్కడ పెద్దచెరువు నుంచి చెంచులు అందరు వెళ్ళిపోయారు కదా అని అభయారణ్యశాఖ వారు పాకలు పీకేసి ఆ గ్రామాన్ని అభయారణ్యంలో కలిపేసుకున్నారు. పరిస్థితులు బాగోలేక చెంచులు పెద్దచెరువుకు తిరిగి వెళితే అక్కడేమో ఇళ్ళు లేవు. అభయారణ్య శాఖ చిన్న ఉద్యోగులు వీళ్ళని వెళ్ళగొట్టేశారట. ఎటూ తోచని స్థితిలో చెట్ల కింద కాపురం చేయసాగేరు. అభివృద్ధి పథంలోకి తీసుకువెళదామని ఎంతో నిజాయితీగా పథకం తయారు చేశారు కాని వాటిల్లో కల్పించినవీ, కల్పించుదామని అనుకున్నవీ

భౌతికావసరాలే. మానసిక, సాంస్కృతిక సౌకర్యాల గురించి ఆలోచించలేదు. రెండింటికి చెడ్డ రేవడి అన్నట్లు అయ్యింది చెంచుల పరిస్థితి. (పే.76)

ఒకసారి బొమ్మలాపురంలో జాతర జరుగుతుంటే అక్కడ సారా అమ్మకానికి కాంట్రాక్టర్లు పోటీపడుతుంటే, ఒక వర్తకునికి సహాయకులుగా ఉన్న చెంచులు కూడా పోటీ పాట పెట్టారు. మిగతా కాంట్రాక్టర్లు పాటనుండి తొలగకపోతే బాణాలు వేసి కొడతామని బెదిరించారట. చెంచువాళ్ళకోపం తెలిపిన కాంట్రాక్టరు పాటనుండి తొలగిపోయాడట. అప్పటినుండి ఈ ప్రాంతంలో సారా వ్యాపారంలో చెంచులకు స్థానం లభించింది. వ్యాపారం ఎందుకు చేస్తున్నారు అని అడిగితే, వ్యవసాయం లేనివారికి, అడవిలో ఆధారం తగ్గిపోయింది. ముఖ్యంగా భర్త చనిపోయి జీవనాధారం లేనివాళ్ళు సారా కాస్తున్నారని, వాళ్ళకి సారా వ్యాపారం జీవనాధారం అయింది అన్నారు. (పే.87)



*Flute with geometrical, incised design*

*Flute with design in vanna technique*

*Pan-flute with naturalistic engraving*

*...Haimendorf*